గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రాజా ఎలాంగో

క్రిమినల్ అప్పీల్ నెంబరు.666/2016

తీర్పు:

Vవ అదనపు ముఖ్య మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు, విజయవాడ, తేది.19-08-2015న జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ ఫిర్యాది ద్వారా ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది.

నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, సెక్షన్ 138 క్రింద శిక్షింపదగు నేరములపై ప్రతివాదులు 1 మరియు 2 లకు వ్యతిరేకంగా పైన చెప్పిన సి.సి.లో అప్పీలుదారుడు ఫిర్యాదు చేసెను.విద్యావంతులైన మేజిస్ట్రేటు, సమయాను గుణంగా నిందుతులకు వ్యతిరేకంగా జామీను ఇవ్వదగని వారెంటును జారీ చేసెను. మరియు చివరిగా, తేది.19-08-2015కి జామీను ఇవ్వతగని వారెంటుకు అమలు కొరకు వేయబడినది.అతను జ్వరంతో బాధ పడుచుండుట వలన, ఆ రోజున అప్పీలుదారుడు హాజరు కాలేదు మరియు అతని న్యాయవాది కూడా హాజరు కాలేదు.అందువలన, గైర్హాజరీపై మరియు బాటా కొనుసాగుటకు చెల్లించపోవుటపై, విద్యావంతుడైన మేజిస్ట్రేటు పైన పేర్కొన్న సి.సి.ని కొట్టివేసెను.దీని వలననే వ్యధితుడై, అప్పీలు దారుడు/ ఫిర్యాది ప్రస్తుత అప్పీలు దాఖలు చేసెను.

రికార్డులోని సాక్ష్యమును పరిశీలించి మరియు వాదనలు వినినాము.

ప్రతివాదులు 1 మరియు 2లపై జామీను ఇవ్వజాలమని వారెంట్లు పెండింగులో

ఉన్నవనియు మరియు బాటా కొనసాగింపు 23-04-2015న చెల్లించబడేననియు మరియు విచారణ కోర్టు దానిని గమనించుటలో విఫలమైనదనియు మరియు పిటిషనరు జ్వరంతో బాధపడుతున్నందున 19-08-2015న క్రింది కోర్టు ముందు హాజరు కాలేకపోయేననియు మరియు అతని గైర్హాజరీ కావాలని గాని లేక ఉద్దేశపూర్వకంగా గాని కాదనియు, అప్పీలు దారుని విద్యావంతుడైనన్యాయవాది నివేదించెను.

దావాలోని వాస్తవములు మరియు పరిస్థితులు మరియు అప్పీలుదారుని విద్యావంతుడైన న్యాయవాది యొక్క నివేదనలు పరిగణించుచూ, పైన పేర్కొన్న సి.సి.ని పునరుద్ధరించుటకు ఈ కోర్టు సుముఖముగా ఉన్నది.

ఆ ప్రకారంగా, ఐదవ అదనపు ముఖ్య మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు, విజయవాడ, తేది.19-08-2015న సి.సి.నెం.184/2015లో జారీ చేసిన ఉత్తర్వును పునరుద్ధరించుచూ క్రిమినల్ అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది. ఫలితంగా, సి.సి.నెం.184/2015 పునరుద్ధరించబడినది మరియు విద్యావంతులైన మేజిస్ట్రేటు, చట్టప్రకారంగా చర్యను కొనసాగించవలెనని ఆదేశించబడినాడు. ఈ అప్పీలులో ఏవైన ఇతర పిటిషన్లు పెండింగులో ఉంటే అవి ముగించబడినవి

__________________

రాజా ఎలాంగో, న్యాయమూర్తి

26 జులై, 2016